

# జోతిష్యాల

దేశాన్ని పట్టుకున్న ముసురు పదిరోజులై వదల్లేదు. నాలాంటి తిరుగు డుద్యోగం వాళ్ళు. ప్రాణంమీదకొచ్చిన వాళ్ళు తప్ప, ఎవరూ ప్రయాణాలే చేస్తున్నట్టు లేదు యీ ముసురువల్ల. అంచేత యీ ఆల్‌తర్డు రైల్లో కూడా నా కంపార్టుమెంటులో నేను కాక మరో యిద్దరే వున్నారు ఒకడు తంపిలో కుక్కలా ముడుచుకొని పడుకున్నాడు. రెండో ఆయన పెద్ద దేశభక్తుళ్ళా వదో నెంబరు గుడ్డలు వేసుకున్నాడు. అతని చేతి సంచి నిండా కోర్టు రికార్డుంది. అతని కళ్ళ నిండా దగా వుంది. అతని తలమీద ఎన్ని వెంట్రుక లున్నాయో, తల్లో అన్ని పేచీ లున్న లిటిగేషను మనిషిలా వున్నాడు. అంచేత, అతన్తో మాట్లాడా లనిపించక, పొగమంచు ఫొటోలా కిటికీలోంచి కని పిస్తున్న దృశ్యాన్ని చూస్తూ కూర్చున్నాను.

ఈలోగా, ఎవరో రైతుల్లా వున్నారు ఒక మగా, ఒక ఆడా మా పెట్టె ఎక్కి తడి సిన బట్టలు పిడుచుకుంటూ తలుపు దగ్గరే నిలబడ్డారు. ఆ ఆడమనిషి బలంగా, ఎత్తుగా లావుగా, కర్కశంగా, ఏ మంత్రాల మర్రి నుంచో సరాసరి నడిచొచ్చేసిన బ్రహ్మ రాక్షసిలా వుంది. పంచెకట్టి, మీసాలు పెట్టి, గద చేతికిస్తే, అచ్చు దుర్యోధనుళ్ళా వుం టుంది. ఆ మొగాడు మాత్రం, ప్రతిక్షణం పాండవుల పార్టీలో చేరిపోదామనుకునే కురు సైన్యంలోని ఆరటికట్టు సైనికుళ్ళా వున్నాడు.

"ఏవోఁయ్ ! పండుక్కి ముందే అత్తా రింటి కెళ్ళేవేఁవిఁటి?" అంటూ దేశభక్తుడు అతన్ని పలకరించేడు.

"అయ్యో ! సువ్వా కరణం బావ్ !

నాను సూడే నేదు" అంటూ ఆ మనిషి కరణంవేపు కాళ్ళ బురదైనా తుడుచుకోకుండా వెళ్ళింది. ఆమె వెనకాలే నడిచేడు కౌరవ క్వింజ్లింగ్.

"ఏం రాజమ్మా! మొగుణ్ణి పుట్టింటికి లాక్కెళ్ళినట్టున్నావ్?" అని కరణం మళ్ళా పలకరించేడు. "నువ్వాళ్ళే నేవు గాని కరణం బావ్...." ఏదో అనబోయేడు రాజమ్మ భర్త.

"నువ్వలకుండు. నన్జెప్పనీ," అని మొగుడినోరు నొక్కేసింది రాజమ్మ. తర్వాత గొంతు సవరించుకొని స్పీకి తగులుకుంది.

"నువ్వాళ్ళే నేవుగాని కరణం బావ్! నాకు బగమంతుడు గొప్పన్నాయం సేసేసుబోను. ఏటైందో ఎరికా? మొన్న శనోరం పొద్దు, అర్ద మద్దెంతరంగా మా అయ్య కవు రెట్టినాడు, మా తమ్ముడికి ముంచుకొచ్చేనాదని. మా తమ్ముడంటే ఓలను న్నావ్? మా యమ్మి నిచ్చుకున్నానే, ఆడు.

బైలెల్లినావన్నమాటే గాని మా ం తోవలో వుండగానే, మా యమ్మి కేటన్నాయం ఐపోద్దో ఏటోనని. బెద్దిరిల్లిపోయేనంటే నమ్ము. ఎదవరైలు మూడు గంటలు నేటాయేల, మాం గామం సేరేసరికి పొద్దోయింది.

మావెళ్ళేసరికి, అంతా కోజం పోనానికి సిద్దంగుంది. బయటొడేసినారు మా తమ్ముడ్ని. మడిసి మూడొంకర్లు పోనాడు. ఊపిరి తిమ్మన్లో లేనేలేదు. ఆడికాళ్ళ కాడ రెండు లిరిగిన వచ్చినా కూకుండిపోనాది నా కూతురు.

అప్పుడు మాయమ్మినూసేసరికి దుఃఖం ఎలా గొచ్చినాదంటే- సంద్రంలో కెరటాలు వెగుస్తయ్యే - అలా నెగిసింది. గుండెల్లో అగ్గి రాజేసినట్టయిపోనాదంటే నమ్ము అలాటప్పు డెంతేపి సేటి నాబంపె ప్పు.

అంచేత, బండిమీద మా తమ్ముణ్ణొడేసుకొని, మా వూరు పెద్దాట్రు నేడూ - దరమారావు బాబు - ఆరికాడికెళ్ళి, ఆరికాళ్ళ మీద పడిపోయి,"బావ్! ఆ పరేసన్ సేస్తావో, యిండీసనే సేస్తావో, సెయి.కాన్నా తమ్ముడ్ని మా తరంబతికించు" అని బతిమిలాడినాను. డాట్రు బాబుకూడా రేత్తిరేగినంతకే అవస్తపడినాడు. కాని అతగోడికీ అంతుబట్టనేదు మనోడిజబ్బు. ఇక యీ వొయిద్దెం నాబం నేదని పింగిసినాది మలికోడి కూసేసరికి.

అంచాత, పొద్దు పొడిసే సరికి బైలెల్లినాను, మా యమ్మిన్దీసుకొని. ఎక్కడికన్ను కున్నావ్? ఊరవతల మటం ఎట్టినాడే- బైరాగి చాస్త్రుల్లు- ఆరి కాడికి. మాం జేరబోయీ సరికా బాబు తాన్నవాడి, పూజలో కూకున్నాడు. ఆరి కాళ్ళమీద మా యమ్మి నొడేసి, దానిమొగుడ్ని బతిగించమని బతిమిలాడ్నాను. అప్పుడా బాబేటి సేసినాదో ఎరికా? మా యమ్మిని సెయ్యి సాప్మన్నాడు. మా యమ్మి జాపింది. సెయ్యి పరీచ్చగా సూసి. "నీ మొగుడి కేం బయవే? మగోపాతికేకరాలు కొంటే గాని జాపడే. నెగు నెగు. నువ్వింటి కెల్లబొయ్యీ సరికి నెగిసి కూకుంటాడు" సూడన్నాడు. అచ్చంగా ఆ బాబు సెప్పినట్టే ఐందంటే నమ్ము. మావెళ్ళబోయీ సరికి మా తమ్ముడు నెగిసి కూకున్నాడు.

నీకు మెబ్బుగాని కరణం బావ్! చాత్తుర్లు బావ్ సెయి జూసి. శాత్రం సెప్పినాడంటే, యిస్పేమిత్తురుడి సేపావికేనా తిరుగుంటదేటో గాని, ఆరి మాటకి తిరుగుండ దంటే నమ్ము. మందఉడో పాలి ఏటైందో ఎరికా? శాత్తుర్లు బావ్ నాతో "మీ నాయుడుకి పావు కరుస్త దేటోనే" అన్నాడు. అన్నాడో నేదో గాని బారెడు జెర్రి పోతొచ్చి పొడిసినాదా మూడోనాడు.

ఔను గాని బావ్! నాఐకోరటు దావా ఏటౌద్దో ఏటో, ఓ పాలడుగుతా వేటి? నాస్తిసికెళ్తారే నిన్ను."

అని ఆ మనిషాగే సరికి, రైలు ఆగినట్టయింది. తీరా చూస్తే నిజంగానే రైలాగింది. ఆ మనిషీ, ఆవిడ మొగుడూ, కరణం దిగిపోయేరు. ఆ మనిషికి జ్యోతిష్యంలో వున్న మూఢ నమ్మకం చూస్తే, నేను చాలాళ్ళ క్రిందట చూసిన అచ్చంగా అలాంటి మనిషే గుర్తుకొచ్చేడు.

* *

అదంతా జరిగి ఏ పదిహేనేళ్లో అయింది. ఆరోజుల్లో మా మేనమామ విశ్వనాథం బతికుండేవాడు. అతనికి పాతికెకరాల మాగాణీ వుండేది. ప్రయోజకులైన ముగ్గురు కొడుకు లుండేవారు. కానీ అవేవీ అతవి గొప్పతనానికి చిహ్నాలు కావు. ఆయన జ్యోతిష్య శాస్త్రజ్ఞానం, వాక్శుద్ధీ, ఆయన ప్రత్యేకతలు. తన పాండిత్యం యితరులకు తెలియకుండా వుంచాలని అతని ప్రయత్నం. కాని పువ్వు పరిమళం దాగనట్టు అతని కీర్తి చాలావరకూ వ్యాపించింది. తెల్లారేస్తే ఎక్కడెక్కడ్ణించో వచ్చేవారు జనం."మా ఆవుపెయ్య కనిపించడం లేస్సార్!" "మా ఆడపిల్ల నల్లుడు తీసికెళ్ళడం లేస్సార్!" "మా అబ్బాయికి ఎం. బి. బి. యస్. లో సీటొస్తుందా సార్!" అని ఏవేవో అడుగుతూనే వుండేవారు,

ఒకనాడు, నే నత నింటికి వెళ్ళేసరికి అత నెవరిదో జాతక చక్రం చూస్తున్నాడు. పక్కనే ఎవరో ముసలాయనా, ఒక కుర్రాడూ వున్నారు. ఆ అబ్బాయికి పాతికేళ్ళయినా వుండవు. మనిషి చురుకైన కళ్ళతో, ఆకర్షణీయంగా, చూస్తే పలకరించా అనిపించేట్టున్నాడు. కళ్ళలో మాత్రం శ్రాస్త నీరసం కనిపిస్తోంది, తను పీలుస్తున్న ఊపిరి సరిపోనట్టు, ఉండుండి బైటకు చెప్పడయి నంత గట్టిగా ఊపిరి పీలుస్తున్నాడు. ముసలాయన మాత్రం జరీ కోటూ, చమ్కీటోపీ మినహా పాతకాలపు రావుబహద్దూర్లా వున్నాడు. అతని బట్టతలమీద అక్కడా అక్కడా వున్న వెంట్రుకలు జలతారు వెంట్రుకల్లా మెరుస్తున్నాయి. అతని వళ్ళు తడిసిన బట్టల్లోంచి కనిపించినంతగా కనిపిస్తోంది తను కట్టుకున్న సన్న బట్టల్లోంచి. మనిషి చూస్తే పండిన దబ్బపండులా వున్నాడు.

నన్ను పలకరించి, కూర్చోమని, మా మామ మళ్ళీ జాతకచక్రం పరీక్షలో పడిపోయ్యేడు, కొంతసేపయ్యేక "బంగార్లా చేర్పండి సేనిటోరియంలో. తొమ్మిది నెలల కల్లా పూర్ణారోగ్యంతో బైట కొచ్చేస్తాడు, వట్టి చేతుల్తో కాదు. పెళ్ళికొడుకై మరీ వస్తాడు" అన్నాడు. అత నా మాట లంటున్నప్పుడు, నేను ఆముసలాయన మొహంలో చూసిన రిలీఫూ, ఆ అబ్బాయి కళ్ళ లోని ఆశా నా జన్మలో మరిచిపోలేను. తరువాత వాళ్ళు కృతజ్ఞతలు తెల్పి వెళ్ళిపోయేరు.

మా మావగారు వాళ్ళ సంగతంతా చెప్పేరు. వాళ్ళు తన పక్కింట్లో మూడేళ్ళయి వుంటున్నారుట. ఆ ముసలాయన కంట్రాక్టరుట. కొడుకు అంతగా చదువుకోలేదుట. ఇప్పుడిప్పుడే తండ్రి దగ్గర వ్యాపారం నేర్చుకుంటున్నాట్ట. పాపం! అకస్మాత్తుగా యీ మధ్యే టి. బి. వచ్చిందట. ఆ తండ్రి కొడుకులిద్దరికీ జ్యోతిష్యంలో పిచ్చి నమ్మకమట. మాటికీ, మాటికీ మా మావగారిని కన్సల్టుచేసి అతనిమాట రైటైనప్పుడల్లా ఎంతో పొంగిపోతారట.

ఆ తర్వాత, నేను నా చదువు ఉద్యోగంలో పడిపోయి, వాళ్ళ సంగతే మరచిపోయేను. కాని కొన్నాళ్ళు పోయేక నేను మళ్ళీ వెళ్ళినప్పుడు మావగారే జ్ఞాపకం చేశారు. "ఇదివరకు నువొచ్చినప్పుడొచ్చేరు. పరంధామయ్యా, కొడుకూ గుర్తుందీ? పాపం! అతను పోయేడు."

"మరి నువ్వు బతుకుతాడన్నావ్!" అనకుండా వుండలేక పోయేను.

"పోయింది కొడుకు కాదు, తండ్రి. కొడుకేం నిక్షేపంలా వున్నాడు. ఈ మధ్యే సేనిటోరియంనుంచి తిరిగొచ్చేడు. గదియో. క్షణమో యిక్కడికొస్తానని కబురు చేసేడు" అన్నాడు మా మావగారు.

ఆ తర్వాత ఆ అబ్బాయొచ్చేడు. మనిషి ముగ్గుర్ని తన్నేట్టు ఆరోగ్యంగా వున్నాడు. అతన్ని చూసి నేను పక్కగదిలోకి వెళ్ళిపోయినా, వాళ్ళ మాటలు స్పష్టంగా వినిపిస్తూనే వున్నాయి. ఆ అబ్బాయి మాటల సారాంశం యిది. సేనిటోరియంలో ఎవరో నర్సు అతన్ని ప్రేమించిందట. అతనిక్కూడా ఆమె అంటే యిష్టమేనట. కాని తన జబ్బు ఎప్పటికేనా తిరగబెడుతుందేమోనని అతని భయమట. కాబట్టి ఆమెను కట్టుకుంటే, ఆమెకు మోసం చేసినట్టౌతుందట. ఆమెకంటే తను ఎక్కువ బతుకుతానన్న హామీ వుంటేనే ఆమెను చేసుకోదలిచేడట. కాబట్టి యిద్దర్లో ఎవరు ముందు పోతారో చూసిపెట్టమని యిద్దరి జాతకాలూ యిచ్చి అతను వెళ్ళిపోయేడు.

ఆ మధ్యాహ్నం నే నిద్ర లేచే సరికి వాళ్ళ జాతకాలింకా చూస్తూనే వున్నాడు మా మావగారు. తర్వాత పరీక్ష పూర్తిచేసి అతను తువ్వాల్తో కళ్ళజోడు తుడుచుకుంటూంటే "ఎలా వున్నాయ్ జాతకాలు?" అని అడగకూడకపోయినా అడిగేసేను.

"ఏముంది! యిద్దరిదీ మధ్యమాయుష్షే. ఆవిడ రెండేళ్ళు దాటి బతకదు. ఇతగాడు ఆ తర్వాత మహావుంటే మరో ఏడాదో, ఏడ్నర్ధమో వుంటాడు." అన్నాడు మామావగారు తువ్వాల్తో మొహం తుడుచుకుంటూ.

నాకు సంబంధం లేని వాళ్ళవైనా రెండు నిండు ప్రాణాలు త్వరలో పోతాయంటే ఎంతో కష్టమనిపించింది.

ఆ తర్వాత కొంతసేపటికి ఆ అబ్బాయొచ్చి తనే ఆ నర్సు కంటె ఎక్కువ కాలం బతుకుతాడన్న మా మావగారి అభిప్రాయం తెలుసుకొని వెళ్ళిపోయేడు.

మరి కొన్నాళ్ళకి ఆ అబ్బాయి సంగతే మర్చిపోయేను. ఇది జరిగిన కొన్ని సంవత్స

## బీనాదేవి

రాలకి హైదరాబాదులో హోటలు హవాయిలో గార్డెన్లో కూర్చున్నాను.

స్వర్గం నుండి ముక్క విరిగి, భూమ్మీదకు జారిపోయినట్టుందా హోటలు బిల్డింగు.

స్వర్గంలో పూసిన వింత పూవుల్లా వున్నాయి, గార్డెన్లో అందంగా అమర్చిన ప్లాస్టిక్ కుర్చీలు.

ముట్టుకుంటే రంగంటుకుంటుందా అన్నంత నీలి నీళ్ళున్న స్విమ్మింగ్ పూలుంది పక్కనే.

ప్లాస్టిక్ దుస్తులు తొడిగిన అందమైన కొవ్వు బొమ్మల్లా వున్నారు దొరసాన్లు

దేవ నర్తకి కాలి మువ్వల చప్పుళ్ళా శ్రావ్యంగా వినిపిస్తోంది డాన్సింగు హాల్లోంచి సంగీతం.

కరగని మంచు ముక్కల్లా వున్నాయి గార్డెన్లో బ్లూలైట్లు. పన్నీటి జల్లులా మీద పడుతున్నాయి ఫౌంటెన్ తుంపరలు.

అంత పెద్ద హోటల్లో బసచేసే తాహతు నాకులేదు. కాని ఆ హోటలు మేనేజరు నా స్నేహితుడవడం వల్ల ఆ హోటల్లోనే దిగుతా నెప్పుడూ. తాహతుకు మించిన పరిసరాలకు సరిపళ్ళేక, కొత్త పెళ్ళికూతుర్లా తల దించుకొని, ఒక టేబిలు దగ్గర కూల్ డ్రింకు స్ట్రాతో గెలుకుతూ కూర్చున్నాను. గార్డెన్లో చాలా టేబిల్సు ఖాళీగానే వున్నాయి.

ఈలోగా, నా వెనక టేబిలు దగ్గర కిలకిల నవ్వులూ, గ్లాసుల్లో ద్రవం పోసిన చప్పుడూ, విని వెనక్కి తిరిగి చూశేను.

ఎవరో యువకుడు మూడు గ్లాసుల్లో విస్కీ పోస్తున్నాడు. అందంగా, దర్జాగా టిప్‌టాప్‌గా డిన్నరు డ్రెస్సుతో వున్నాడు. కాస్త పెద్దసైజు పొరలు, తొడుక్కున్న అందమైన నాగుపాము పిల్లల్లా షైట్ డ్రెస్సెస్ తొడుక్కున్న యిద్దరు యువతులు, అతని కుర్చీ రెండు చేతులమీదా కూర్చున్నారు. అతను నన్ను చూడగానే ఆశ్చర్యంతో విస్కీ సీసా టేబిల్ మీదుంచేసి "నేను గుర్తున్నానా?" అంటూ దగ్గరకొచ్చేడు.

నిజం చెప్పాలంటే నాకు గుర్తులేదు, కాని ఆ మాటని, అతన్ని కష్టపెట్టడం ఇష్టం లేకపోయింది. ఏమనాలో ఆలోచించేలోగా అతనే "నేనూ! పరంధామయ్యగారబ్బాయిని ఆనందరావుని. మీ మావగారింటి పక్కనుండే వాళ్ళం. రండి, మా రూంకి వెళదాం" అంటూ లేచేడు.

తాగున్నాడు, రూంకి తీసికెళ్ళి తంతాడేమోనని లోపల భయమున్నా, సభ్యత కోసం అతన్తో వెళ్ళక తప్పలేదు. గదిలోకి వెళ్ళేక తలుపు మూసేస్తూ "ఇంకో ఏడాదిలో నేను చావడం తథ్యం" అన్నాడు, నావేపు గిర్రున తిరుగుతూ.

ఇంకో ఏడాదిలో నేనే చచ్చిపోతానని నాతో చెప్పినట్లయింది నాకు. ఆ తర్వాతంతా అతనే చెప్పేడు. ఆవేళ తనదీ, తను కాబోయే భార్యదీ ఆయుః ప్రమాణాలు మా మావగారు నాతో చెప్తున్నప్పుడు ప్రమాదవశాత్తు పై ధరుగుమీదుండి అతను విన్నాట్ట. విన్నాక యింటికెళ్ళిపోయి, ఏమీ తెలీనట్టు మళ్ళీ వచ్చేట్ట మా దగ్గరికి. తనని ప్రేమించిన నర్సునే పెళ్ళిచేసుకున్నాట్ట. మా మావగారు చెప్పినప్రకారం ఆమె పెళ్ళయిన రెండేళ్ళకే

చనిపోయిందట. ఆమె పోయి దగ్గర దగ్గర ఏడాదైందట.

"అంచేత ఏం చేసేన నుకున్నారు ? పెళ్ళాం పోయేక ఆస్తంతా కేష్ చేసేసేన. దెబ్బయివేలొచ్చింది. అప్పటికి నేను బతి కేది మహా ఐతే రెండేళ్ళు. అంచేత నా ఆనందానికి నేను కేటాయించింది సంవత్సరానికి ముప్పై వేలు. నేను ఛస్తే గవర్నమెంటుకి మిగిలేది పదివేలు.

ఏం చెయ్యమంటారు ? ఒంటరిగాడి. నా అన్న వాళ్ళెవరూ లేరు. భూమ్మీద నూకలున్నన్నాళ్ళు హాయిగా బతికెయ్యడమే నా ప్లాన్. ఈ హోటల్లోనే నా మకాం" అంటూ నవ్వేడు.

అతని నవ్వులో బాధ అపశ్రుతిగా పలికింది. అతను తనమీద కప్పుకుంటున్న ఆనందపు తెరలు చింకిరిగా కనిపించేయి నాకు

ఇది జరిగి పదేళ్ళయిపోయింది. రైల్లో యీ ఆదమనిషి జ్యోతిష ప్రసంగం తెచ్చే వరకూ అతను గుర్తుకొచ్చేడు. ఈలోగా హైదరాబాదు చేరేను. అతను గుర్తుకొచ్చి మనసు వికలమైపోయింది. ఎక్కడున్నాడో ? ఏం చేస్తున్నాడో ? అసలు బతికున్నాడో. లేదో ? అతను బతకాలని గాని. మరణించాలని గాని కోరుకోలేకపోయేను. అటువంటి సంఘటన లే జరక్కూడదు.

మా స్నేహితుడు కార్లో తన హోటలుకి తీసుకుపోయేడు. నన్నో టేబిలు దగ్గర కూర్చోపెట్టి డిన్నరు పంపుతానని చెప్పి వెళ్ళిపోయేడు.

తను చెరపట్టిన స్త్రీలను బంధించడానికి, ఎవరో రాక్షసుడు కట్టించిన మాయామహల్లా వుందా హోటలు.

భూమిలోంచి పుట్టుకొచ్చిన విషపు పువ్వుల్లా వున్నాయి గార్డెన్లో కుర్చీలు.

...గాణి వుండేది. ప్రయోజకులైన ముగ్గురు స్విమ్మింగ్... డుకు లుండేవారు. కానీ అవేవీ అతని చన్నాతేస... తనానికి చిహ్నాలు కావు. ఆయన ...శాస్త్రజ్ఞానం, వాక్శుద్ధి, ఆయన అక్కడా అక్కడా ... పాండిత్యం యితరులకు శ్మశానంలో యీమరు గంతని ప్రయత్నం. స్తున్నాయి డాన్స్ హాల్లో వయొలిన్లు. ...తని కీర్తి చనిపోయిన వాని కళ్ళల్లా నిర్జీవంగా ...శేస్తే వున్నాయి గార్డెన్లోని బ్లూలైట్లు.

బేరర్ డిన్నర్ ట్రే పట్టుకొచ్చి టేబిలు మీద సర్దడం ప్రారంభించేడు. పేపరు చదువుకుంటూ అతనివేపే చూశ్నేదు నేను. అతను సర్దడం అయ్యేక పేపరు దించి అతన్ని చూసేను. అతన్ని చూడగానే నా గుండె కొట్టుకొనే క్రమం ఒక్కసారి తప్పింది. అతను నన్ను చూసి పోల్చుకున్నట్టు కనుబొమ్మ లెగరేసి, మళ్ళా బెస్ట్ బేరర్ మేనర్స్‌తో ఏమీ తెలీనట్టు వెళ్ళిపోయేడు.

అతనే ఆనందరావు.

***


# గీతా ప్రచురణలు

| | |
|---|---|
| గీతా సాంఘీక శాస్త్రము 2 వ తరగతి | గీతా సాంఘీక శాస్త్రము 3 వ తరగతి |
| గీతా సామాన్య శాస్త్రము 2 వ తరగతి | గీతా సామాన్య శాస్త్రము 3 వ తరగతి |
| గీతా బాలాగణితము 2 వ తరగతి | గీతా ఇంగ్లీషు రీడరు 4 వ తరగతి |
| గీతా ఇంగ్లీషు రీడరు 3 వ తరగతి | గీతా ఇంగ్లీషు వర్క్‌బుక్కు 4, 5, 6, 7, 8 తరగతులకు, |

అనుభవము కలిగిన గ్రంథకర్తలచే రచింపబడినవి.
మంచి కమీషన్ యివ్వబడును

— పబ్లిషర్స్ —

గీతా పబ్లికేషన్స్
అరండల్‌పేట 5 వ లైను — గుంటూరు - 2

డిస్ట్రిబ్యూటర్లుగా ఏజన్సీలు యివ్వబడును. వలయువారు మా కంపెనీకి వ్రాయగలరు.